

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 20 జనవరి 2026   7 పేజీలు




ఆర్గానిక్ పసుపు పంటకు

# జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్

- పసుపు బోర్డు తొలి వార్షికోత్సవ సభలో ఎం.పీ.,కలెక్టర్ వెల్లడి
- సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని పసుపు రైతులకు పిలుపు
- ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని హామీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**   ( వివరాలు 2లో )



# మహిళా సాధికారతకు 'చేయూత'

- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ
- 582 మంది మహిళా సంఘాలకు 1,91,83,496 రూపాయల చెక్కు అందజేత

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డిలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీతో పాటు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరై మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు.కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియం సోమవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ, మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని మహిళలకు చెక్కులు, చీరలు పంపిణీ చేశారు.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో మహిళా లోకంలో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో 582 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.1,91,83,496/- (ఒక కోటి 91 లక్షల 83 వేల 496 రూపాయలు) విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ," మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి కుటుంబానికి వెన్నెముక మహిళే. (మిగతా 2లో)



# భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం

- పేలుడు పదార్థాల కేసు నమోదు
- ముగ్గురు నిందితుల అరెస్ట్ - ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పేలుడు పదార్థాల కొనుగోలు, నిల్వ, రవాణా, అమ్మకం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. సోమవారం రోజున జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాజేష్ చంద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేసు వివరాలలోకి వెలితే 18నరామారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. రాజశేఖర్ రామారెడ్డి రథాల గైని ప్రాంతంలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా గర్గుల్ గ్రామం వైపు నుంచి అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనాన్ని గమనించారు.పోలీసులను చూసి వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. వారిని వెంబడించి పట్టుకొని విచారించగా వారు ఎటువంటి అనుమతులు లేకుండా జెలటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, వైరులను నిజామాబాద్ జిల్లా నందిపేట్ గ్రామానికి చెందిన వరికుప్పల నర్సింలు నుండి కొనుగోలు చేసి గాంధారి మండలంలో నివాస ప్రాంతాల మధ్య ఉన్న బండ రాళ్లను పేల్చేందుకు (మిగతా 2లో)



ప్రభుత్వ తోడ్పాటును

# సద్వినియోగం చేసుకోవాలి

- వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి
- పాల్గొన్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత సంకల్పంతో మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. బోధన్ పట్టణంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు సోమవారం బోధన్ లోని రోటరీ భవన్ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి రూ. కోటీ 99 లక్షల విలువ చేసే వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. పట్టణ మహిళా సంఘాలకు మొట్ట మొదటిసారి తమ ప్రభుత్వం వడ్డీ లేని రుణాల కింద నిధులను కేటాయించిందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇతోధిక తోడ్పాటు గురించి (మిగతా 2లో)



# ఆర్గానిక్ పసుపు పంటకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆర్గానిక్ పసుపు పంటకు విస్తృత స్థాయిలో డిమాండ్ ఉన్నందున సేంద్రీయ విధానంలో పసుపు పంట సాగుపై దృష్టిని కేంద్రీకరించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు పిలుపునిచ్చారు. జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో తొలి వార్షికోత్సవ సభ, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.పీ అరవింద్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బోర్డు కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఐ.ఏ.ఎస్ అధికారిని ఎన్.భవానిశ్రీ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు ద్వారా ఏడాది కాలంగా రైతులకు అందించిన తోడ్పాటు, చేపట్టిన కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బోర్డు చైర్మన్, కార్యదర్శులు వివరించారు. ఎం.పీ అరవింద్ మాట్లాడుతూ, పసుపు సాగులో నిజామాబాద్ జిల్లా ప్రత్యేకతను కలిగి ఉందని, మూడు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంత రైతులు అలుపెరుగకుండా కొనసాగించిన పోరాటాలు, నిరవధిక కృషి ఫలితంగా జాతీయ పసుపు బోర్డును ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని



ప్రభుత్వం ఏడాది క్రితం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిందని అన్నారు. బోర్డు ఏర్పాటైన ఫలితంగా ఇక్కడి పసుపు పంటకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఏర్పడుతోందని, విదేశాలకు నిజామాబాద్ ప్రాంత పసుపు పంటను పరిచయం చేయడంలో బోర్డు సఫలీకృతం అయ్యిందని అన్నారు. మునుముందు బోర్డు ద్వారా పసుపు రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా చూస్తే పసుపు పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని అన్నారు. అయితే రైతులు ఆర్గానిక్ పసుపు పంటను సాగు చేస్తే మరింత డిమాండ్ ఉంటుందని ఎం.పీ సూచించారు. ఎన్ని వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసినా, ఆర్గానిక్ పసుపు పంటను మంచి డిమాండ్ తో కూడిన ధర పొందవచ్చని, ఈ మేరకు ట్రేడర్లను రప్పించే బాధ్యతను బోర్డు స్వీకరిస్తుందని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పసుపు రైతుల సాధకబాధకాల గురించి తనకు స్పష్టమైన అవగాహన ఉందని, వారికి ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. రైతులు పురాతన సంప్రదాయ పద్ధతులకు బదులుగా, అందుబాటులోకి వచ్చిన ఆధునిక, సాంకేతిక విధానాలలో నాణ్యమైన పసుపు పంటను సాగు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఆధునిక యంత్ర పరికరాలను, నాణ్యమైన వంగడాలను వినియోగించడంతో పాటు, సేంద్రీయ విధానంలో పంటను సాగు చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉంటుందని హితవు పలికారు. పసుపు ఎగుమతులను అంతర్జాతీయ స్థాయిలో జరిగేలా పసుపు బోర్డు విశేషంగా కృషి చేస్తోందని, రైతులు కూడా మరింత నాణ్యమైన పసుపు పంటను పండిస్తే మంచి మద్దతు ధర పొందవచ్చని సూచించారు. కేవలం పంట సాగుకే పరిమితం కాకుండా, పసుపు ప్రాసెసింగ్ విధానాలలోనూ శాస్త్రీయ పద్ధతులను అవలంభించాలని, ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ దిశగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, పసుపు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఉద్యానవ శాఖ సంయుక్త సంచాలకుడు శ్రీనివాస్ రావు, పసుపు బోర్డు అధికారులు, రైతులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సమాఖ్య ప్రతినిధులు ప్రస్తావిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు ప్రకటించారు. బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలతో వ్యాపార లావాదేవీల నిర్వహణ ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించాలని సూచించారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం విరివిగా రుణాలు అందించడమే కాకుండా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, స్కూల్ యూనిఫాంల స్టిచింగ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి వాటిని సైతం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ళను మహిళల పేరిట మంజూరు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు ఇంటి నిర్మాణం కోసం రుణాలను కూడా అందజేస్తున్నామని తెలిపారు. ఎంబ్రాయిడరీ వర్క్ నైపుణ్యం కలిగి ఉన్న మహిళా సభ్యులకు కుట్టు యంత్రాలు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మహిళల గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసేలా ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్ర



మాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. రుణాలతో పాటు మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తోందని అన్నారు. ప్రభుత్వ తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వడ్డీ లేని రుణాలను ఇతర అవసరాలకు మళ్లించకుండా, లాభాలను అందించే వ్యాపారాలలో పెట్టుబడిగా వినియోగించాలని హితవు పలికారు. ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా కోటీశ్వరులు కావాలని ఆకాంక్షించారు. సరికొత్త ఆలోచనలతో ప్రణాళికాబద్ధంగా అంకిత భావంతో కృషి చేస్తే అనూహ్య రీతిలో ఆర్థిక విజయాలు సాధించవచ్చని అమెజాన్ వంటి వ్యాపార సంస్థల విజయాల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ ఉటంకించారు. అయితే, ఎంత ఉత్సాహంగా రుణాలు తీసుకుంటున్నారో, అంతే ఉత్సాహంతో తిరిగి చెల్లించేందుకు చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ప్రతి మహిళా సభ్యురాలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే అర్హులైన వారు వాటిని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ లక్ష్యం దిశగా ముందుకు సాగుతారని సూచించారు. కేవల ం ఆర్థిక ప్రగతి మాత్రమే కాకుండా సామాజిక అభివృద్ధిని సైతం సాధించేలా మహిళలను చైతన్యవంతులను చేయాలని సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. సంఘాల కార్యకలాపాల నిర్వహణను పకడ్బందీగా పర్యవేక్షించాలని, తీర్మానాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీఆర్డీఏ సాయాగౌడ్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, పట్టణ మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

### ...అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ, ఈ నెల 21వ తేదీ లోగా పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. అగ్నిమాపక శకటం అందుబాటులో ఉండాలని ఫైర్ డిపార్ట్మెంట్ వారికి, అంబులెన్స్, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచచవతీతీచను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు 'చేయూత'

(మొదటి పేజి తరువాయి)

ఒక ఇంటి అభివృద్ధి ఆ ఇంటి మహిళ ఆర్థిక స్థితిగతుల పైనే ఆధారపడి ఉంటుంది. అందుకే మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందన్నారు. ఈ నిధులను మీ చిన్న వ్యాపారాలకు, పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడిగా మలచుకోవాలి. గతంలో వడ్డీలు కట్టలేక మహిళా సంఘాలు ఎదుర్కొన్న ఇబ్బందులు నాకు తెలుసు. కానీ ఇప్పుడు అలాంటి భయం అవసరం లేదు. పైసా వడ్డీ లేకుండా ప్రభుత్వం మీకు అండగా నిలుస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలి. మహిళా సాధికారత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదు. మెప్మా ద్వారా ఇలాంటి మరిన్ని పథకాలను నేరుగా మీ దరికి తీసుకొస్తాం. కామారెడ్డిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతాం," అని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, "ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళలు సరైన మార్గంలో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా స్థిరపడాలి. రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని నిధులు పొందే అవకాశం ఉంటుంది. జిల్లా యంత్రాంగం మహిళా సంఘాల బలోపేతానికి ఎల్లప్పుడూ సహకరిస్తుంది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, ఎమ్మార్వో, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. లబ్ధి పొందిన మహిళలు ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రభుత్వ సలహాదారులు, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

## భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం

(మొదటి పేజి తరువాయి)

తరలిస్తున్నట్టు తెలిసింది. వీరు గతంలో కామారెడ్డి పరిసర ప్రాంతాలలో కూడా ఇలా పేలుడు పదార్థాలు ఉపయోగించి బండరాళ్లను పగులగొట్టారన్నారు. ఈ విషయములో పలు సెక్షన్ల కింద రామారెడ్డి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు. ఎ1 వద్ద నుంచి 50 జెలటిన్ స్టిక్స్, హోండా షైన్ ద్విచక్ర వాహనం (టీఎస్16 ఈఎం 7607), ఒక ఐఫోన్ మొబైల్ ఫోన్ స్వాధీనపర్చుకున్నామన్నారు..ఎ2 వద్ద నుంచి 6 డిటోనేటర్లు, సుమారు 52 మీటర్ల వైరు, ఒక జియోభారత్ కీప్యాడ్ మొబైల్ ఫోన్, స్వాధీనం చేసుకున్నారన్నారు. ఇద్దరు నేరస్తుల సమాచారంతో పోలీసులు నందిపేట్ గ్రామానికి వెళ్లి ఎ3 : వరికుప్పల నర్సింల కుల వృత్తి (స్టోన్ కట్టర్), కొండగడప గ్రామం మోత్కూరు మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా ఇప్పుడు నందిపేట్ గ్రామం మండలం, నిజామాబాద్ జిల్లా వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఇతను అక్రమంగా పేలుడు పదార్థాలను ఎలాంటి లైసెన్సులు లేని వ్యక్తులకు కూడా అధిక ధరలకు అమ్ముతున్నాడన్నారు. ఎ3 వద్ద నుంచి 20 జెలటిన్ స్టిక్స్, 4 డిటోనేటర్లు, సుమారు 5 మీటర్ల వైరు, ఒక ఒప్పో , మొబైల్ ఫోన్, రెండు రిజిస్టర్స్ స్వాధీనపర్చుకున్నామన్నారు. ఈ విచారణలో పేలుడు పదార్థాల లైసెన్స్ ఉన్న ఎ4 ఓరుసు సాయి మల్లు ఏ మల్లేష్, మాచర్ల గ్రామం, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా ఇతను ఈ పూర్తి అక్రమ వ్యవహారములో ప్రమేయం ఉన్నట్లు వెల్లడైందన్నారు. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని తెలిపారు. అక్రమంగా పేలుడు పదార్థాల వినియోగం వలన ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం కలిగుతుందని తెలిసి కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాల?న్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన కామారెడ్డి రూరల్ సీ.ఐ.రామన్, రామారెడ్డి ఎస్సై రాజశేఖర్, మాచారెడ్డి ఎస్సై అనిల్, మహేందర్, సిద్ధరాములు కైలాష్ ను జిల్లా ఎస్పీ అభినందించడం జ?రిగింద?న్నారు. విలేకరుల సమావేశంలో కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 73 ఫిర్యాదులు...

**సూర్య ఇందూర్**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన



ప్రజావాణి కార్యక్రమానికి 73 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ తో పాటు సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నిజామాబాద్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం మీదే

**- జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

"ప్రణాళిక బద్ధమైన చదువు విజయానికి మార్గం" అంశంపై మానసిక అవగాహన సదస్సును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి మండలం గర్గులు గ్రామంలో నిర్వహించారు. కామారెడ్డి మండలం గర్గుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఎక్సైజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "ప్రణాళిక బద్ధమైన చదువు విజయానికి మార్గం" అనే అంశంపై విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకున్నప్పుడే దేనినైనా జయించగలమని ఉద్ఘాటించారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు ప్రణాళిక వేసుకొని చదువుకోవాలని, సందేహాలు ఏమైనా ఉంటే తమ ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పరీక్షా కాలంలో



విద్యార్థులకు ఏర్పడే మానసిక సమస్యలు, టీనేజీలో వచ్చే అవరోధాలను అధిగమించేందుకు విద్యార్థులతో చర్చించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని అటువంటప్పుడే విద్యార్థులు చదువుపై ఇష్టంతో మార్కులు సంపాదిస్తారన్నారు. మార్కులు తక్కువ వచ్చాయని ఫెయిల్ అయ్యా మను మానసిక చింతను దరిచేరనీయరాదని, ఎటువంటి మానసిక సమస్యలు తలెత్తిన తమను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎక్సైజ్ ఎస్సై విక్రం కుమార్ మాట్లాడుతూ.. టీనేజ్లో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసవ్వడం గత కొంతకాలంగా చూస్తున్నట్లు ఇప్పుడు కాకపోయినా రానున్న రోజుల్లో విద్యార్థులు చెడు వ్యసనాలకు దగ్గరయ్యే అవకాశం ఉండడంతో వాటి జోలికి వెళ్లకుండా ఉండేందుకు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. తమ ఇళ్లల్లో కానీ తమ చుట్టుపక్కల ఇళ్లల్లో కానీ గ్రామాల్లో మత్తు పదార్థాలు ఎవరైనా వినియోగించిన కలిగి ఉన్న తమకు సమాచారాన్ని చేరవేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి క్రమశిక్షణాహితంగా ఉంటూ విజయాలను సొంతం చేసుకోవాలని సూచించారు. మానసిక సమస్యలు తలెత్తితే 14416ని, డ్రగ్స్ సంబంధిత సమాచారం తెలిస్తే 14446 ని సంప్రదించాలని తమ వివరాలను గోప్యంగా ఉంచుతామని జిల్లా సోషల్ వర్కర్ డా.రాహుల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యధిక మున్సిపల్ కౌన్సిలర్ స్థానాలు కైవసం చేసుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**

**సూర్య బాన్సువాడ**

బాన్సువాడ మున్సిపాలిటీలో జరిగబోయే ఎన్నికల్లో అత్యధిక కౌన్సిలర్ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుని మున్సిపల్ అధ్యక్ష పీఠాన్ని దక్కించుకుంటుందని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం బాన్సు వాడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో పార్టీ కార్యకర్తలు,నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. బాన్సువాడ పట్టణ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే వేగంగా జరిగిందని స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపాలిటీకి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.అప్పుడు టిఆర్ఎస్ ఉన్న వ్యక్తులు పార్టీలు మారినప్పటికీ అభివృద్ధి మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వం లోనే జరిగిందన్నారు ముఖ్యంగా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, వీధి దీపాలు వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించామన్నారు.



బాన్సువాడ పట్టణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సుమారు రూ.650 కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఆ నిధులతో పట్టణం రూపురేఖలు మారాయని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. అభివృద్ధి చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేనని, ప్రజలు ఈ విషయం గమనిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యతను పక్కన పెట్టి, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రతిరోజూ కేసీఆర్ పై దుష్ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజలు త్వరలోనే నిజాన్ని గ్రహించి బీఆర్ఎస్ కు మళ్లీ అధికారా న్ని అప్పగిస్తారని ధీమా వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని చెప్పా రు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బాన్సువాడ మున్సిపాలిటీలోని మొత్తం 19 వార్డులను బీఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు.పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలనిపిలుపునిచ్చారు. సమావేశం అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి బాజిరెడ్డి గోవర్ధన్ పార్టీ కండువాలుకప్పిస్వాగతంపలికారు. కార్యక్రమంలో జుబేర్, అంజిరెడ్డి, రత్నకుమార్, బీర్కూర్ సర్పంచ్ ధర్మతేజ, మోచి గణేష్, సాయిబాబా, బోడ చందర్, రమేష్ యాదవ్, గౌస్, మహేష్, శివ తదితరు లు పాల్గొన్నారు.

## భవిత సెంటర్ ఫిజియోథెరపీ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్**

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రం లోని భవిత కేంద్రంలో ప్రతి సోమ వారం, గురువారం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించబడుతున్న ఫిజియోథెరపీ క్యాంప్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏర్పాటు చేయబడినదే భవిత కేంద్రం అని తెలిపారు. ఈ కేంద్రంలో సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యను అందించడంతో పాటు, వారి మానసిక, శారీరక ఎదుగుదలకు సహాయం చేస్తారని చెప్పారు.విద్యార్థులకు విద్యతో పాటు వసతులు, అవసరమైన స్టడీ మెటీరియల్స్, ఫిజియోథెరపీ వంటి సదుపాయాలను కల్పిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పి రాజ నరసయ్య ఫిజియోథెరపిస్ట్ అఖిల తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు సత్కారాలు మెమొంటోలు అందజేత

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ జడ్పీహెచ్చవతీతీచస్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు లగోరి ఆటల లో రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయికి వెళ్లిన విద్యార్థులు రుచిత, శృతి ,సైనిత, మాన్విత్, విశాల్, శ్రీకాంత్ లను పంచాయతీ పాలకవర్గ సభ్యులు శాలువాలతో మెమొంటోలతో సత్కరించారు. పాఠశాలను జాతీయస్థాయిలో రావడానికి కురిచేసిన ప్రధానోపాధ్యాయులు మల్లీశ్వరిని అభినందించారు. అదేవిధంగా వీరు ఆటలో రాణించడానికి కృషిచేసిన పిడి దేవ సుకన్యను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అంక్సాపూర్ గ్రామ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఎంపిక కావడం అనేది చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. పిల్లలు చదువులతో పాటు ఆటలో రాణించినట్లయితే జీవితంలో మంచి స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని కావున ప్రతి విద్యార్థి చదువుపై ఆటలపై శ్రద్ధ చూపాలని అన్నారు. పాఠశాలలోని 19 మంది విద్యార్థులను సన్మానించి వీరికి మెడల్స్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం రవిచంద్ర రఘునాథ్ కాంతయ్య శ్రీదేవి యమునా వినోద్ సదాశివ్ దేవరాజు జాన్సన్ వేణుగోపాల్ రెడ్డి రాజు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 16వ వార్డులో బీజేపీకి షాక్..!

**- కాంగ్రెస్ లో చేరిన బీజేపీ నాయకులు**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని 16వ వార్డు అశోక్ నగర్ కాలనీకి చెందిన బీజేపీ నాయకులు ఆ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ వార్డ్ ఇంచార్జి బట్టు అరుణ్ కుమార్ తో పాటు 20మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అశోక్ నగర్ కాలనీకి చెందిన బీజేపీ పార్టీ యువకులు మణికంఠ, చింటూ, ప్రీతం, పవన్, చిక్కి, రాజేష్, విలాస్, సాయి, మన్ను, మింటూ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు చాట్ల వంశీ కృష్ణ, పంపరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కోటేష్ , గడ్డం హరిధర్ రెడ్డి, బల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని జడ్పీహెచ్చవతీతీచస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లీశ్వరి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ తిట్ల శ్రీనివాస్ ఉపసర్పంచ్ నేరెళ్ల రాజేశ్వర్ ,వార్డు సభ్యులు బుట్టి మధు, ఆర్మూర్ మోహన్, ను పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌలిక వసతులను కల్పిస్తామని విద్యార్థుల సంఖ్యను పెంచడంలో తోడ్పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి చందర్, రఘునాథ్, కాంతయ్య, శ్రీదేవి, యమునా, వినోద్, సదాశివ్, దేవరాజ్ ,జాన్సన్ వేణుగోపాల్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.

## రైతులకు కరపత్రాలు అందజేత

**సూర్య వేల్పూర్**



ఈరోజు వేల్పూర్ మండలం పచ్చల నకూడా గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో జీరో కరెంట్ బిల్ రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వడం చాలా సంతోషదాయకమైన విషయమని ప్రజా ప్రభుత్వంలో నూతన సంవత్సర అలాగే సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటింటికి కరపత్రాలు కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది. రైతులు ప్రజలు ప్రజా ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్, కిషన్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు జెండా కాడి లింగేశ్వరూ, కృపాల్ , సదానంద్, పాలెం లక్ష్మను, నోముల రవి శ్రీనివాస్ లైన్మెన్ ఖలీదు రైతులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## కాశప్ప చిస్తి ఆరాధన మహోత్సవం

**సూర్య లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని అయ్యపల్లి తాండాలో సోమవారం వట్పల్లి వెంకట ఖ్వాజా, కాశప్ప చిస్తి గారి ఆరాధన,సందల్ కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా భక్తులు సుమారు 27 గంటల పాటు సప్త భజన కార్యక్రమం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని బాన్సువాడ,ఎల్లారెడ్డి,తిమ్మారెడ్డి, అన్నాసాగర్, లింగంపేట్, శెట్పల్లి, కోమటిపల్లి, భవానీపేట్,అయ్యాపల్లి,పర్మల్ల,బానాపూర్ తోపాటు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో కాశప్ప చిస్తి ఆశ్రమానికి విచ్చేశారు. భక్తులు ఆదివారం ఉదయం 5 గంటల నుండి సోమవారం ఉదయం 9 గంటల వరకు సప్త భజన కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం తో పాటు అతిధులకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీఠాధిపతి గురు ప్రతాప్ చిస్తీ,అంకం కొండయ్య చిస్తీ,వెంకటప్ప చిస్తీ, దుర్గయ్య చిస్తీ,లింగం చిస్తి,మోహన్ చిస్తి,రాజులు సెట్ చిస్తి తోపాటు ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన అర్బన్ శాసనసభ్యులు

## - ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన పలు డివిజన్ల కు చెందిన కాలనీవాసులు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ అర్బన్ అభివృద్ధి లక్ష్యంగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి తన నియోజక వర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చొరవ చూపి స్తూ డివిజన్ కు కోటి రూపాయల చొప్పున రోడ్లు డ్రైనేజీ ఇతర అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసినట్లు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి పథకం ద్వారా నగరంలోని 19 డివిజన్ పరిధిలోని రోడ్ నెంబర్ 5 లో భూమి పూజ నిర్వహించినట్లు ఆయన అన్నారు. అదేవిధంగా 20 డివిజన్ ఎల్లమ్మ గుట్ట, 36వ డివిజన్ నాందేవ్ వాడ, 34 వ డివిజన్ మిర్చి కాంపౌండ్, 49వ డివిజన్ శ్రీదేవి టాకీస్ రోడ్డు, 50 డివిజన్ పరిధిలోని గురుద్వార్ దగ్గర, 27వ



డివిజన్ పరిధిలోని వర్ని చౌరస్తా ప్రాంతాల్లో, 8 వ డివిజన్ పరిధిలోని బంగారు మైసమ్మ గుడి మరియు సాయి నగర్ రోడ్ నెంబర్ 2, 46వ డివిజన్ పరిధిలోని ముదిరాజ్ గల్లీ ( పోచమ్మ గల్లి ), 44వ డివిజన్ పరిధిలోని ఖలీల్ వాడి ప్రాంతాల్లో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహి ంచినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ నగర అభివృద్ధి లక్ష్యంగా తన నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన రోడ్లు, నాణ్యమైన డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్ల ఏర్పాటుకు ఈ ప్రత్యేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో అర్బన్ నియోజకవర్గాన్ని దేశంలోనే కాకుండా రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆదర్శవం తమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో పబ్లిక్ హెల్త్ డిఇ మరియు ఇంచార్జ్ మునిసిపల్ నగేష్ రెడ్డి మరియు పబ్లిక్ హెల్త్ ఎఈ లు శివకృష్ణ మరియు శంకర్ పాల్గొన్నారు.

# బ్రిలియంట్ వాసవి హైస్కూల్లో రహదారి భద్రత పై అవగాహన

## - రవాణా శాఖధికారి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు--2026 ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్య ంలో బ్రిలియంట్, వాసవి స్కూల్ లో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి స్నిగ్ధ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడటంలో 'గోల్డెన్ అవర్' కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అలాగే రోడ్డు



ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్ లకు ప్రభుత్వం అందిస్తున్న చట్ట పరమైన రక్షణలు మరియు ప్రోత్సాహకాలను విద్యార్థులకు వివరించారు. సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ఈ అవగాహనను తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా చేరవేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు ఉదయ్, మధు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## -ఆర్మూర్ రూరల్ సీఐ గడ్డంజాన్ రెడ్డి

**సూర్య బాల్కొండ / మెండోరా**

ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని మెండోరా ఎస్ఐ సుహాసిని ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా సోమవారం మెండోరా మండలం దూద్గాన్ గ్రామం దగ్గర ఎన్ హెచ్ 44 రోడ్డు వద్ద బ్లాక్ స్పాట్ అయినా కోతి దేవుని వద్ద రోడ్డు భద్రతపై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత అవగా హన కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సీఐ గడ్డం జాన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి,తమ ప్రాణాలను కాపాడు కోవాలని సూచించారు,రోడ్డు ప్రమాదంలో తమ



ఆత్మీయులను కోల్పోయిన బాధితులతో మాట్లాడారు పోచంపాడ్ కు చెందిన మహమ్మద్ జహంగీర్ రోడ్డు ప్రమాదంలో తన కొడుకును కోల్పోయారు అని గత మూడు నెలల క్రితం పోచంపాడ్ లో తన కొడుకు హెల్మెట్ ధరిం చకుండా ద్విచక్ర వాహనం నడుపుతూ అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టగానే అక్కడి అక్కడే మృతి చెందడు అని తెలిపారు.అనంతరం సీఐ మాట్లాడుతు హెల్మెట్ ధారణ ద్విచక్ర వాహనదా రులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ఇది ప్రమాద సమయంలో ప్రాణ రక్షణకు కవచంలా పని చేస్తుందని తెలిపారు. అజాగ్రత్త వల్ల, మద్య ం సేవించి వాహనాలు నడపరాదని ,అతివేగం ప్రమాదకరమని హెచ్చరి ంచారు.యువత రాష్ డ్రైవింగ్ చేయొద్దని,మైనర్లు వాహనాలు నడపకు ండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరా రు.ప్రభుత్వ లక్ష్యం నెరవేరాల ంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటిం చాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామంలో భద్రతా ప్రమాణాలపై ప్రజలకు అవగాహన కల్పించా రు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ప్రమోద్, శ్రీనివాస్, బాబా, రవి గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు,గ్రామ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలం జలాల్ పూర్ గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను నూత నంగా ఎన్నికైన గ్రామ సర్పం చ్ గుండేటి మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ మూగ భోజన్న చేతుల మీదుగా ప్రారంభి



ంచారు, ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు సర్పంచ్ గుండేటి మోహ న్ రెడ్డి,ఉప సర్పంచ్ మూగ భోజన్న లకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమం సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి ఉప సర్పంచ్ మూగ భోజన్న ఫీల్డ్ అసిస్టెంట్ గద్బాంద అనిల్ కుమార్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# సర్పంచ్ ధర్మ తేజను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి

**సూర్య బాన్సువాడరూరల్**

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ సర్పంచ్ అరిగే ధర్మ తేజను మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఘనంగా సత్కరిం చారు.సోమవా రం బాన్సువాడ పార్టీ కార్యాలయం లో టీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమా వేశం నిర్వహించారు.బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. పార్టీ తరపున బీర్కూరు సర్పంచ్ గా గెలిచిన ధర్మ తేజను బాజిరెడ్డి అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.యువకులు రాజకీయాల్లోకి రావడం అభినంద నీయం అన్నారు.గ్రామాలను అభివృద్ధి పరుస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అంజి రెడ్డి, జుబేర్, నార్ల రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు



# కంజర పాఠశాలలో వేమన జయంతి ఉత్సవాలు

**సూర్య మోపాల్**



మోపాల్ మండలం కంజార తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల యందు వేమన జయంతి సందర్భంగా నిర్వహించిన పద్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, మెమెంటో లను మరియు వేమన శతక పుస్తకాలను ప్రిన్సిపాల్ జి విజయ లలిత చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ జయంతి ఉత్సవం వేమన ఫౌండేషన్ అనంతపురం వారి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జీవిత సత్యాలను తన పద్యాల ద్వారా సమాజానికి అందించిన వేమనను ఈ సందర్భంగా స్మరించుకోవడం హర్షం వ్యక్తం చేస్తూ, అద్భుతంగా రాగయుక్తంగా పద్యాలను పాడి ప్రశంసా పత్రాలను గెలుపొందిన విద్యార్థినులకు అభినందనలు తెలపడం జరిగింది. వేమన ఫౌండేషన్ అనంతపురం వారి సౌజన్యంతో తెలుగు ఉపాధ్యాయు రాలు డి కల్పన ఈ జయంతి ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ వి పి రూపాని, సీనియర్ పి డి ఉదయశీల, తెలుగు ఉపాధ్యాయుల శైలజాన్ రాధ దీన మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు భాగం పంచుకున్నారు.

# వార్డులో బోరు మోటరు, వీధి దీపాల ఏర్పాటు

**సూర్య రెంజల్**

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామం లోని పలు వార్డులలో బోరు మోట రు మరియు దీపాలను ఏర్పాటు చేపట్టినట్లు ఉప సర్పంచ్ మానస రాకేష్ రెడ్డి, వార్డ్ సభ్యుడు షబ్బీర్



తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని 12 వార్డులో త్రాగునీటి సమస్య ఉన్న బోరు మోటర్ ను రిపేరు చేసి ఏర్పాటు చేయడం, విద్యుత్ స్తంభాలకు వీధి దీపాల ఏర్పాటు, మురికి కాలువను పంచాయతీ పారిశుద్ధ కార్మికులతో కలిసి శుభ్రం చేపిం చినట్లు వారు తెలిపారు. గ్రామంలోని ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తా మని అన్నారు. వీరి వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బిజెపిలోకి వలసలు

## - మారుతున్న సమీకరణాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణం 32 వ వార్డు మాజీ కౌన్సిలర్ సత్య రాధిక, అశోక్ గౌరవ కామారెడ్డి శాసన



సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి...ఆధ్వర్యంలో కాషాయ కండువా కప్పుకొని బీజేపీ లో చేరడం జరిగింది. బిజెపి గెలుపు కోసం పనిచేస్తామని మున్సిపల్ లో బిజెపి జండా ఎగరవేస్తామని తెలిపారు.

# రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చి వేసిన వేల్పూర్ ఎస్సై

**సూర్య వేల్పూర్**

రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా వేల్పూర్ మార్కెట్ కమిటీ నుండి వేల్పూర్ వెళ్లే మార్గంలో అమీనాపూర్ వద్ద ఉన్న రైల్వే బ్రిడ్జి పై భారీ గుంత



ఏర్పడింది. దీనివల్ల ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడటం వల్ల దీనిని పరిశీలించిన ఎసచవతీచ సంజీవ్ వారి సిబ్బందితో కలిసి గుంతలను పూడిచివేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష

**సూర్య- బిక్కనూర్**

మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ఇద్దరికీ జైలు శిక్షతోపాటు జరిమానా విధించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మండల కేంద్ర శివారులో సోమవారం పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపు



తున్న కామారెడ్డి మండలంలోని నరసన్న పల్లికి చెందిన వినోద్ కుమార్, బిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన కుమ్మరి పవన్ కళ్యాణ్ లను సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ ఇద్దరికీ ఒకరోజు జైలు శిక్షతోపాటు వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహ నాలు నడిపితే జైలు శిక్ష తప్పదని, ప్రతి వాహనదారుడు రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు.

# తల్లిపై కొడుకు హత్యాయత్నం.. డబ్బులు, బంగారం కోసం ఘాతుకం

**- ఏ ఎస్ పి చైతన్య రెడ్డి వెల్లడి**

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

డబ్బులు, బంగారం ఇవ్వడం లేదని మద్యం మత్తులో తల్లిపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కామారెడ్డి పట్టణంలోని వివేకానంద కాలనీకి చెందిన కంచర్ల గౌరవ్వ వద్ద ఉన్న డబ్బు, మెడలో ఉన్న 3 తులాల బంగారు గొలుసు తీసుకోవడానికి కొడుకు రాజేష్ ప్రయత్నించగా గౌరవ్వ నిరాకరించింది. దాంతో మద్యం మత్తులో ఉన్న రాజేష్ తన చేతికి ఉన్న కడియంతో గౌరవ్వపై దాడి చేయగా తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడిపోయింది. పోలీసులకు సమాచారం రావడంతో గౌరవ్వ పరిస్థితి గమనించిన పోలీసులు పెట్రోకార్‌లో




జీజీహెచ్‌కు తరలించారు. అనంతరం తల్లి వద్ద నుంచి తీసుకున్న బంగారు గొలుసును జేపీఎన్ రోడ్డులో అమ్మడానికి ప్రయత్నించిన రాజేష్‌ను అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించడం జరిగింద న్నారు. అతని వద్ద నుంచి బంగారు గొలుసు, కడియం, మొబైల్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గౌరవ్వకు ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతుందన్నారు. తల్లిదండ్రుల బాధ్యత కొడుకులపై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేస్తే కఠిన చట్టాలు ఉన్నాయని ఏఎస్పీ గుర్తు చేశారు. కల్లు తాగి మత్తులో ఉన్న వ్యక్తిని ఇంటికి తీసుకెళ్తామని చెప్పి అతని వద్ద మొబైల్, డబ్బులు చోరీ చేసిన ఇద్దరిని అరెస్ట్ చేయడం జరిగిందని ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. ఈనెల 13న పట్టణానికి చెందిన ఇర్ఫాన్ అనే వ్యక్తి నిజాంసాగర్ చౌరస్తాలో ఉన్న కల్లు దుకాణంలో కల్లు తాగాడు. మత్తులో ఉన్న ఇర్ఫాన్‌ను గుర్తించిన ఇస్లాంపురాకు చెందిన ఖుతుబొద్దీన్, సమీర్‌లు బైక్‌పై ఇంటికి తీసుకెళ్తామని నమ్మించారు. బైక్‌పై నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అతని వద్ద ఉన్న మొబైల్, రూ.700 నగదు తీసుకుని పారిపోయారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు రావడంతో ఖుతుబొద్దీన్, సమీర్‌లను అరెస్ట్ సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు లిఫ్ట్ ఇస్తామంటే నమ్మి వాళ్లవెంట వెళ్లవద్దని ఏఎస్పీ సూచించారు. సమావేశంలో పట్టణ సీఐ నరహరి, ఎస్సై బాల్ రెడ్డి పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగను పట్టుకున్న పోలీసులు

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బరంగేడిగి గ్రామానికి చెందిన బోయి అనుష బాయ్ ఇటీవల బీర్కూర్ సంతలో కూరగాయలు కొనుగోలు చేసి వెళుతున్న క్రమం లో నిందితుడు బైక్ పై ఎక్కిం చుకొని మార్గమధ్యంలో కత్తితో బెదిరించి ఆమె మెడలోని పుస్తెలతాడు, బంగారు గుండ్లు బలవంతగా లాక్కొని పారిపోయిన ఘటనలో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు డిఎస్పి పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలతో సీసీటీవీ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉప యోగించి నిందితుడు ఉపయోగించిన ద్విచక్ర వాహన నంబరు ఆధారంగా అతని కదలికలపై నిఘా ఉంచారు. తిమ్మాపూర్ మూలమలుపు వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా ద్విచక్ర వాహనదారులను తనిఖీ చేస్తుం డడంతో నిందితుడు పోలీసులను చూసి పారిపోతున్న క్రమంలో పట్టుకొని విచారణ చేయడంతో గతంలో చేసినటువంటి దొంగతనం బయటపడింది. పారిపోతున్న నిందితుడని చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బందిని డిఎస్పి విట్టల్ రెడ్డి అభినందించారు. ఆయన వెంట రూరల్ సిఐ తిరుప తయ్య, ఎస్సై మహేందర్, కానిస్టేబుల్ శివ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఒలంపిక్ స్థాయికి ఎదగాలి

**- జాతీయ, రాష్ట్ర స్థాయి విజేతలకు జిల్లా ఎస్పీ అభినందనలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, కామారెడ్డి జిల్లా పేరును సువర్ణాక్షరా లతో లిఖించిన క్రీడాకారిణులను జిల్లా ఎస్పీ. రాజేష్ చంద్ర, ఘనంగా అభినందించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో క్రీడాకారిణులను, వారి తల్లిదండ్రులను కోచ్ లను ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు. విజేతల వివరాలు: ఆర్. విద్యాసాయి: జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఆర్. శ్రీనివాస్ – రూపారాణి దంపతుల కుమార్తె. జాతీయ స్థాయి రోయింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఒక బంగారు పతకం (Gold), రెండు కాంస్య పతకాలు (దీతీశీఅఓవ) సాధించి జిల్లా



గర్వపడేలా చేశారు.ఏ. సాయి శ్రేష్ఠ: ఏ. రమ్య – సాయి కృష్ణ దంపతుల కుమార్తె. తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ సబ్ జూనియర్ ఛాంపియన్‌షి ప్(8 సంవత్సరాల విభాగం)లో స్టాండింగ్ బ్రాడ్ జంప్‌లో గోల్డ్ మెడల్ సాధించి రికార్డు సృష్టిం చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మన జిల్లా క్రీడాకారులు కేవలం జాతీయ స్థాయికే పరిమితం కాకుండా అంతర్జాతీయ ఒలింపిక్ స్థాయి క్రీడల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాం క్షించారు. క్రీడాకారిణులను ప్రోత్సహిస్తున్న వారి తల్లిదం డ్రులను ఆయన అభినందించారు. అలాగే, ఆర్. విద్యాసాయిని తీర్చిదిద్దిన అకింపేట్ స్పోర్ట్స్ స్కూల్ కోచ్‌లను మరియు ఏ. సాయి శ్రేష్ఠను మేటి అథ్లెట్‌గా తీర్చిదిద్దిన కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ కోచ్ టి. శివ గౌడ్‌ను ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమ ంలో కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, , కామారెడ్డి జిల్లా ఎస్జీఎఫ్ (SGF) సెక్రటరీ హీరలాల్ పాల్గొని క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీనియర్ సిటిజన్ కార్యాలయంలో ఆటల పోటీలు

**- అధ్యక్షులు పున్న రాజేశ్వర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సోమవారం రోజున సాయంత్రం ఐదు గంటలకు గణతంత్ర దినోత్స వ సందర్భంగా స్థానిక సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆటల ,పాటల పోటీలను జిల్లా అధ్యక్షులు పున్న రాజేశ్వర్ ప్రారంభించారు .వారికి ప్రధాన కార్యదర్శి ఎం రాజన్న సహకరించారు. నేటి నుండి ఈనెల 25వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించబడును. మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఆటలు ,పాటలు దోహదపడతాయని అధ్యక్షులు వారు తెలియజేశారు. క్యారం డబుల్ మరియు సింగల్, రమ్మీ కప్, చెస్, యోగ, నడక, షటిల్ డబల్ మరీ సింగిల్స్ పాటల పోటీలు. గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవం నాడు బహుమతులు అందజేయబడును. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం రాజన్న, ఉపాధ్యక్షులు డాక్టర్ పివి నరసింహం, కోశాధికారి జైహింద్ గౌడ్, ముఖ్య కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి పురుషోత్తం, టి రామ్ కిషన్ జి రాజారెడ్డి ,ఆంధ్ర బ్యాంక్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి

**- ఎమ్మెల్యే పోచారం**

**సూర్య బాన్సువాడ రూరల్**



మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతు ందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచా రం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీనివాస గార్డెన్ లో సోమవారం డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ బాన్సువాడ పట్టణ 302 డ్వాక్రా మహిళా సంఘాలకు రూ. 86.93 లక్షల చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, నాయకులు జంగం గంగాధర్, నార్ల సురేష్, ఎజాజ్, పిట్ల శ్రీధర్, గురు వినయ్, ఉదయ్, దావూద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీలకు సంబంధించిన శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రజావాణి కి 75 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో 75 అర్జీలను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ సబ్ కలెక్టర్ కిరణ్మయి, RDO వీణ, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్వో సునీత దేవి చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఆర్జీలను తీసుకున్నారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ ఆనందం, మండల పశు వైద్యాధికారి దేవేందర్, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# వార్డులో నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ ధర్మతేజ

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ గ్రామంలోని 8 వ వార్డులో గత కొన్ని రోజులుగా పంచాయతీ కి సంబంధించిన మోటారు కాలి పోవడ ంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్యను వార్డు సభ్యునితో పాటు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన బోరుకు మరమ్మతులు చేయించి కాలనీవాసుల నీటి కష్టాలను తీర్చడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు శివకుమార్, శంకర్, కొర్రి కృష్ణ తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు సన్మానం

**సూర్య,బీర్కూర్**



ఇటీవల నూతనంగా బీర్కూరు మండల తాహసి ల్దార్ గా బాధ్యత లు చేపట్టిన సవాయి సింగ్ కు లయన్స్ క్లబ్ ఆధ్వర్య ంలో సన్మానం నిర్వహిం చారు. అనంతరం లయన్స్ క్లబ్ అందిస్తున్నటువంటి సేవలను సభ్యులకు అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్, జోన్ చైర్మన్ సంతోష్, సీనియర్ లయన్స్ సభ్యులు మేకల విట్టల్, కిషోర్, గాలయ్య తదితరులు ఉన్నారు.

# అంతరిక్ష కేంద్రం సందర్శనకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని

**సూర్య , నాగిరెడ్డిపేట్**



మండల కేంద్రంలోని గోపాల్ పేట్ తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని ర్యాకల లావణ్య నెల్లూరు జిల్లాలోని ఇస్రో సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం సందర్శనకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం సందర్శించడానికి కామరెడ్డి జిల్లా అధికారులు ఎంపిక చేసిన 50 మంది బృందంలో ఆదర్శ పాఠశాల విద్యార్థిని రేఖలు లావణ్య కూడా పాల్గొంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఇస్రో సంస్థను సందర్శించే అవకాశం కల్పించినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా విద్యాధికారి రాజు లకు తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ తెలిపారు.

# ఖానాపూర్,కాలూర్,సారంగాపూర్ డివిజన్‌ల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- ఖానాపూర్ లో రూ.ఒక కోటి పనులకు, కాలూర్ లో రూ.3.69 కోట్ల పనులకు,**

**సారంగాపూర్ లో రూ.ఒక కోటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని ఖానా పూర్ ,కాలూర్, సారంగాపూర్ డివిజన్‌లో మొత్తం రూ. 5.69 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఖానాపూర్ డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి పనులకు రూ.1 కోటి నిధు లు,కాలూర్ లో మరో రూ.3.69 కోటి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఖానాపూర్, కాలూర్ లో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడు తూ ఖానాపూర్,కాలూర్ డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ కాలంలో పట్టించుకోని ఖానాపూర్,కాలూర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే ఖానా పూర్ కి రూ.442 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని గుర్తు చేశారు.కాలూర్ కి రూ.673.73 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.సారంగాపూర్ గ్రామానికి మాత్రమే ఇప్పటి వరకు 387.06 కోట్ల అభివృద్ధి పనులు చేశామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అద్దె బస్సులు, ఇందిరమ్మ ఇళ్లు,



ఉచిత రేషన్ కార్డు--సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా బోనస్ వంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరుతున్నాయని వివరిం చారు.ఖానాపూర్, కాలూర్ లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఇప్పటి వరకు రూ.11.88 కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టామని, తా జా శంకుస్థాపనలు జరుగుతున్నాయని పేర్కొన్నా రు. ఖానాపూర్, కాలూర్ ప్రాంత అభివృద్దే తన లక్ష్యమని తెలిపారు.త్వరలో జరిగే నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.కాలూర్ లో తన సొంత సిడిపి నిధులతో రూ.10 లక్షలతో మహిళా భవనం, చేపడతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు ఇచ్చారని, గుజరాత్ మోడీ దేశాన్ని అమ్ముకుంటున్నాడని విమర్శించారు. ఎయిర్ పోర్టులు, రైల్వే స్టేషన్లు, రోడ్లు,టోల్ గేట్లును ఆదాని, అంబానికి బిజెపి వాళ్లు అమ్ము కుంటున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. త్వరలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఉన్నాయని బీఆర్ఎస్ బిజెపి ఒకటై రాముడు అక్షింతలు తీసుకువచ్చి ఓట్లు అడుగు తారని అన్నారు. బీఆర్ఎస్ బిజెపిని నమ్మి ఓట్లు వేస్తే నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధి చెంద దని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడీల రాములు, గంగా నర్సయ్య, అగ్గు భోజన్న, యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,ఖానాపూర్ డివిజన్ అధ్యక్షులు రాజేందర్,ఎ ఎం సి డైరెక్టర్ లు రాజలింగం, భాగరెడ్డి, గంగారెడ్డి,నరేందర్,శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హనుమండ్లు, మునిపల్లి సాయిరెడ్డి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళకూ చీరలు పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ మహేష్

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఆర్డిఓ పార్థసింహారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో సోమవారం ముత్యపు రాఘవులు కళ్యాణమండపం లో డ్రాక్రా మహిళ లకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు కార్యక్రమానికి ఇందిరమ్మ చీరల పంపిణీని నీ పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాల తో అర్హులైన ప్రతీ మహిళకు చీర అందేలా చూ డాలని, ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని కలెక్టర్ స్పష్టం చేశారని మున్సిపల్ కమిషనర్ మహేష్ తెలిపారు ఈ కార్యక్రమానికి ఆర్డిఓ పార్థ సింహారెడ్డి చేతుల మీదుగా డ్వాక్రా మహిళలకు చీరలను పంపిణీ చేశారు , అనంతరం అలాగే కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనం



తరం ఆయన మాట్లాడుతూ ఈ చీరల ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రతి నియోజక వర్గానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించారు. నవంబర్ 19 న ప్రారంభమైన పట్టణ ప్రాంతాల్లో నుంచి మార్చి 8 వరకు కొనసాగుతుందనీ 18 ఏళ్లు నిండిన మహిళలకు ఆధార్ కార్డు ఆధారంగా ఈ చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నమనీ అన్నారు ప్రతినిధులతో నిర్వహించి. ఈ పథకం అమలులో ఎలాంటి విమర్శలకు, పొరపాట్లకు తావులేకుండా, అర్హులైన ప్రతీ మహిళకు తప్పనిసరిగా చీర అందేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.

## రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న తండ్రికొడుకులు

**- గుండె ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తం అందజేత.**

**సూర్య కామారెడ్డి టౌన్.**

హైదరాబాద్ లోని ప్రైవేటు వైద్యశాలలో గుండే ఆపరేషన్ నిమిత్తమై బొల్లినేని రాజగోపాల్ నాయుడు విశ్రాంత ఐఏఎస్ అధికారి,ఐఐటి రాయచూర్ మరియు గోవా చైర్ పర్సన్ కు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం అని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర



ఐపిఎస్ సూచనల మేరకు కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి,స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,వారి కుమారుడు పుట్ల కృతిక్ లు ఈ రోజు రక్త దానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఒక ప్రక్క పోలీస్ శాఖలో విధులను నిర్వహిస్తూనే సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరాలు,తల సేమియా చిన్నారుల కోసం అవగాహన కార్యక్ర మాలు, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,పుట్ల కృతిక్ లకు అభినందనలు తెలియజేశారు.



## పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృధి చేస్తాం

**సూర్య భీమ్‌గల్**



భీమ్‌గల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ నాయకులపైనే ఉందని, అభివృద్ధి చేసే బాధ్యత కూడ మేమే తీసుకుంటా మని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోదిరే స్వామి పేర్కొన్నారు. ఈ రోజు పట్టణంలోని 2, 6, 9, 12 వార్డులలో టీయూఐఎఫ్‌డీ నిధులు (TUIFD funds రూ 11.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్, సహకార సంఘాల స్టేట్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, స్టేట్ మినరల్ డెవోలోప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి ల సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఇప్పటికే వార్డుల వారిగా అభివృద్ధి పనులు గుర్తించడం జరిగిందని, పనులు పూర్తి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పర్శ అనంతరావు, సుంకరి సురేష్, పతాని కృష్ణ, ఆయా వార్డుల మహిళలు చంద్రకళ, పద్మ, నవీన, బోదిరే నాగమణి, ప్రేమలత, లక్ష్మి, పద్మ. ఆలకుంట శివరాణి, సుహాసిని, నర్సు, మానస, కట్ట లక్ష్మి, మంజుల, సునీత, సౌమ్య, రమ్య, శ్రీనివాస్, రాజన్న, పెద్ద బాలు, నర్సయ్య, నవీన్, వంశీ, దినేష్, దాసు, నల్లూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



ఇందిరా మహిళా శక్తి కార్యక్ర మంలో భాగంగా బిచ్కుంద మండ ల కేంద్రంలో మహిళలకు ఇందిం మ్మ చీరలను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సోమ వారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తుందని అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారతే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు.మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ పేదల అభ్యున్నతికోసం అనేక సంక్షేమ పథకాలను అమ లు చేసి, దేశ అభివృద్ధికి బలమైన పునాది వేశారని గుర్తు చేశారు. మహిళ లు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటు రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు.రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తుందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు.మహిళలు విద్య ఉద్యోగాలతో పాటు రాజకీయ, అన్ని రంగాల్లో రాణించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ , పార్టీ మండల అధ్యక్షులు, స్థానిక మండల నాయకులు, మహిళా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను అతి వేగంగా నడప వద్దు - ఎస్సై

**సూర్య నిజాంసాగర్**



వాహనదారులు వాహనాలను అతివే గంగా నడప వద్దని నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ అన్నారు. సోమవారం వడ్డేపల్లి గ్రామ శివారు లోని సైలని బాబా దర్గా సమీపంలో నిజాంసాగర్, పిట్లం ప్రధాన రహదారి పక్కన మూల మలుపుల వద్ద ఉన్న చెట్లను నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ జెసిబి సహాయంతో చెట్లను తొలగించా రు.నిజాంసాగర్ నుండి పిట్లం వైపు వెళ్ళే రోడ్డు పై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉండడంతో మూల మలుపుల వద్ద జరగుతున్న ప్రమాదాలను నివారించడం కోసం ఎరైస్ ఎలైవ్ ప్రోగ్రామ్ లో భాగంగా రోడ్డు కి అడ్డుగా ఉన్న చెట్లను, పొదలను జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సై తో పాటు కానిస్టేబుళ్లు శ్యామ్, ప్రవీణ్, రాము లు పాల్గొన్నారు.

## హెడ్ కుక్ మహిళా వాచ్ ఉమన్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య ముప్కాల్**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ముఖ్యవంటమనిషి,మహిళా వాచ్ ఉమెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని దీనికి సంబంధించి అనుభవము పదవ తరగతి పాసైన స్థానిక మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. దీనికి సంబంధించి పూర్తి వివరాలను 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు సాయంత్రం నాలుగున్నర గంటల వరకు అప్లికేషన్లు సమర్పించవలసిందిగా స్పెషల్ ఆఫీసర్ వినోద ఒక ప్రకటనలో తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలి

**సూర్య బోధన్**



ట్రాఫిక్ నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని బోధన్ ఎస్‌హెచ్‌వో వెంకటనారాయణ అన్నా రు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ బైక్‌లు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్లు డ్రైవ్ చేసినప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవాలని.. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని సూచించారు. వేగాన్ని అదుపులో ఉంచుకొని వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమా దాల కారణంగా ఎన్నో జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని.. ఎదుటి వారు కూడా ఇబ్బందులు పాలయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. డ్రంకన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఇంటివద్దకే మేడారం ప్రసాదం

**సూర్య బోధన్**

మేడారం వెళ్ళలేని భక్తులకు ఆర్టిసి కార్గో ద్వార కేవలం రూ. 299 లకే మేడారం సమ్మక్క, సారక్క ప్రసాదం ఇంటి వద్దకే తెచ్చి ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ బి. విశ్వనాధ్ తెలిపారు. బోధన్ పట్టణం లోని డిపో కార్యాలయంలో సోమవారం సమ్మక్క, సారక్క ప్రసాదం పంపిణి కర పత్రాలను డిపో మేనేజర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ వెబ్ సైట్ ద్వారా లేదా ఆర్టిసి కార్గో కౌంటర్ల వద్ద బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్యాకేజిలో బంగారం (బెల్లం), పసుపు, కుంకుమ మరియు అమ్మవార్ల ఫోటో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది గిరి, రాములు, సందీప్, నవీన్ కుమార్, బోధన్ డిపో కార్గో ఐవీజు కిశోర్ పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణ తరగతులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

నూతనంగా ఎన్నికైన సర్పంచుల శిక్షణా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 532 గ్రామపంచాయతీలకు జచెందిన సర్పంచులకు తేదీ 19.01.2026 నుండి 28.01.2026 వరకు షెడ్యూల్ ఖరారు చేయబడిమొదటి విడతలో భాగంగా తేదీ 19.01.2026 నుండి 23.01.2026 వరకు దోమకొండ, లింగంపేట్, బాన్సువాడ,



మహమ్మద్‌నగర్, బిక్నూర్ మండలాలకు చెందిన సర్పంచులకు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని ఈ క్రమంలో సోమవారం మొదటి రోజు 16 మంది సర్పంచులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసర్పంచులు,ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలను సమగ్రంగా అవగాహన చేసుకొని గ్రామసభల నిర్వహణ, ఆదాయ వనరుల పెంపు, నిధుల సమర్థవంతమైన వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎనిమిది మంది టిఓటిలు నిర్వహిస్తున్నారనీ టిఓటిలుగా డిఎల్పిఓ సురేందర్, డిఎల్పిఓ ఎల్లారెడ్డి, ఎంపీడీవో ఎస్.ఎస్. నగర్, ఎంపీడీవో రామారెడ్డి, అడిషనల్ డిఆర్డీఓ, ఎంపీఓ (థర్డ్ వై), ఎంపీఓ ఎస్.ఎస్. నగర్, ఈసీ బిక్నూర్, ఎంపీఓ లింగంపేట్ శిక్షణ అందిస్తున్నారు.

# స్వచ్ఛ భారత్ యాత్ర వాహనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవంతంగా కొనసాగుతున్న స్వచ్ఛ భారత్ యాత్రలో భాగంగా యాత్ర వాహనం 9వ రోజున కామారెడ్డి జిల్లా కలెక్టరేట్?కు సోమవారం చేరుకుంది. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వాటిని ఎయంత్రాలలో వేయడం, తడి--పొడి చెత్త వేర్పాటు, వ్యర్థాల ద్వారా వస్తువుల తయారీ విధానాలపై ప్రదర్శన నిర్వహించారు. అలాగే జిల్లా అధికారులకు క్లీన్ అప్ డ్రైవ్పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో స్వచ్ఛ భారత్ యాత్ర



విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్లాస్ట్ ఇండియా ప్రపంచ స్థాయి ప్లాస్టిక్ ఎగ్జిబిషన్‌కు అనుసంధానంగా ఈ యాత్ర వాహనం ద్వారా ప్రతి జిల్లాలో స్వచ్ఛ భారత్ సిబ్బంది ప్రతిరోజూ సుమారు 41 కిలోమీటర్ల మేర కాలినడకన ప్రయాణిస్తూ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ యాత్ర 9వ రోజులో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుందని, క్లీన్ డ్రైవ్ కార్యక్రమాల ద్వారా ప్రజలు, స్వచ్ఛంద సేవకులు కలిసికట్టుగా పరిసరాలు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ డ్రైవ్ ద్వారా చెత్త తొలగింపు, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ, మొక్కల నాటకం వంటి కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం పెరుగుతుందని అన్నారు. క్లీన్ డ్రైవ్ యొక్క ప్రధాన ఉద్దేశం పర్యావరణాన్ని ఆరోగ్యకరంగా ఉంచడమేనని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్ (స్థానిక సంస్థలు), డిఆర్డీఓ పీడీ సురేందర్, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## రైతు అవగాహన సదస్సు లో మట్టి నమూనాలపై

# ప్రసంగించిన త్రై టిం అభిషేక్, బెంజ్ మిల్, ఏవో అనిల్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని మీసంపల్లి రైతు వేదికలో సోమవారం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతుల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ,ఈ సదస్సులో. మిట్టి ల్యాబ్స్ త్రై కన్జర్వేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ను నిర్వహించారు. ప్రధానంగా వరి పంటలో ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రయింగ్ పద్ధతి అమలుతో రైతులు పొందే లాభాలపై విస్తృతంగా చర్చించారు. వరి పొలాల నుంచి వెలువడే మీథేన్ అనే హానికర వాయువును ఎలా తగ్గించవచ్చో, దాని ద్వారా పంట దిగుబడి పెరుగుదల, నీటి వినియోగం తగ్గింపు, చీడపీడల నివారణ వంటి అంశాలపై



రైతులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సు ద్వారా రైతుల పెట్టుబడిని తగ్గించి ఆదాయాన్ని పెంచుకోవచ్చని, అదే సమయంలో పంట ఆరోగ్యం, మట్టి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని వక్తలు వివరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎల్లారెడ్డి ఏవో అనిల్, నిజాంసాగర్ ఏవో అమర్ ప్రసాద్, వ్యవసాయ విస్తరణాధికారులు ముఖిద్, రాజా గౌడ్, రవీందర్ హాజరయ్యారు. అలాగే మీసంపల్లి గ్రామ సర్పంచ్ మైదయ్య, ప్యాక్స్ చైర్మన్ నర్సింలు, గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు. త్రై టీం నుంచి అభిషేక్, రాజు, గణేష్, మిట్టి టీం నుంచి బెంజమిన్, క్రాంతి ఈ కార్యక్రమంలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. రైతుల నుంచి ఈ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలో సోమవారం సూర్య దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను గ్రామ సర్పంచ్ శ్రీకాంతా, డక్టర్ పెద్ద సిద్ధ రాములు. అరగొండ సర్పంచ్ విక్రాంత్ రెడ్డి , ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ, సూర్య దినపత్రిక ప్రజల సమస్యలను నిస్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చే పత్రికగా మంచి గుర్తింపు సంపాదించిందని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సమస్యలు, సామాజిక అంశాలను నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజలకు నిజమైన సమాచారం అందిస్తోందని





ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని, ముఖ్యంగా గ్రామస్థాయి సమస్యలను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా



కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. సూర్య దినపత్రిక భవిష్యత్తులో మరింత విజయవంతంగా ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు..

# గోపాలమిత్ర జిల్లా అసోసియేషన్ కోశాధికారిగా ఎజాస్ యొద్దిన్

**సూర్య,లింగంపేట్**



గోపాలమిత్ర కామారెడ్డి జిల్లా అసోసియేషన్ కోశాధికారిగా లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన ఎజాస్ యొద్దిన్ ను ఎన్నుకోవడం జరిగింది. సోమవారం జిల్లా కేంద్రంలోని గోపాలమిత్ర కార్యాలయంలో జిల్లా గోపాలమిత్ర కార్యవర్గాన్ని ఏర్పాటు చేసారు. ఎజాస్ యొద్దిన్ కు జిల్లా కోశాధికారిగా ఎన్ను కొని ఆయనను జిల్లా కార్యవర్గ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన ఎజాస్ యొద్దిన్ భవానిపేట్ సెక్టర్ గోపాలమిత్రగా పనిచేస్తున్నారు. విధి నిర్వహణలో బాధ్యతయుతంగా పనిచేసే ఎజాస్ జిల్లా కోశాధికారిగా ఎన్నుకోవడం పట్ల గోపాలమిత్ర అసోసియేషన్ సభ్యులు, స్నేహితులు,పలువురు, ఆయన అభినందించారు.

# కోర్ట్ పనులు త్వరగా పూర్తి చేయండి

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ పట్టణానికి ప్రభుత్వం కోర్ట్ మంజూరు చేసిన నేపథ్యంలో కోర్ట్ ఏర్పాటు కొరకు కావలసిన భవనం మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నిజామాబాదు జిల్లా కోర్ట్ జడ్జి భారత లక్ష్మీ సూచించారు. సోమవారం జిల్లా జడ్జినీ మాజీ ఎంపీపీ కన్నె సురేందర్, మాజీ సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షులు మల్లెల లక్ష్మణ్, అడ్వకేట్ సూర సురేష్ లు నిజామాబాదు లో జడ్జిని మర్యాదపూర్వకంగా కలిశారు. కోర్ట్ ఏర్పాటు కొరకు గుర్తించిన భవనం మారమ్మతులు తొందరగా పూర్తి చేస్తే కోర్ట్ ను భీంగల్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ద్వారా పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ కోర్ట్ ఏర్పాటు చేసే భవనం మరమ్మతుల కొరకు నిధులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే. మంజూరు చేసిన నిధులతో మరమ్మతు పనులు వేగంగా ఇక్కడి కాంగ్రెస్ నాయకులు చేయిస్తున్నారు. భవనం త్వరితగతిన పూర్తి చేసి కోర్ట్ ఏర్పాటు కు మార్గం సుగమం చేస్తామని జడ్జి మేడం కు నాయకులు తెలిపారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ క్రీడలు

**సూర్య- బిక్కనూర్**

గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులలో ఉన్న క్రీడా నైపుణ్యాలను బయటకు తీసేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండలంలోని బస్వాపూర్ గ్రామ ఉపసర్పంచ్ గౌరీగారి కార్తీక్ రెడ్డి చెప్పారు. సోమవారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకన్నగారి బాగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండో విడత గ్రామీణ క్రీడలను నిర్వహిస్తుందని, క్రీడల ద్వారా ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

